షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# సిఎం చెబితే వినాలా...!

## కనిగిరిలో 'సిండికేట్' కండి
## బార్‌లో ఎక్సైజ్ అధికారికి భాగం?
## వసూళ్ల కోసం ఒత్తిడి చేస్తున్న అధికారులు





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మార్చి 11)
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెల్టుషాపుల నిర్మూలన విషయంలో ఎన్నో చెబుతుంటారు.... వాటన్నింటిని మేము వినాలా.... పాటించాలా అంటూ కనిగిరి ఎక్సైజ్‌శాఖ అధికారులు బాహాటంగానే వ్యాఖ్యానించడం ఆశ్చర్యాన్ని కలిగి స్తోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి మాటలకు విలువ లేదా అంటూ కొందరు టీడీపీ నేతలు చర్చించుకుంటున్నారు. ముఖ్యమంత్రి మాటలనే లెక్కచేయక పోతే ఇక కనిగిరి ఎక్సైజ్‌శాఖ అధి కారులు ఎవరి మాటలు వింటారో.... మరి ముఖ్యమంత్రి మాటలనే పెడచెవిన పెడుతున్న ఎక్సైజ్ శాఖ అధికారుల పై ఉన్నతాధికారులు ఏ చర్యలు తీసుకుంటారో చూడాలి మరి...

**వివరాల్లోకి వెళితే......**కనిగిరి ఎక్సైజ్ అధికారులు అవినీతి మత్తులో జోగుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలు అమలు చేయాల్సిన అవసరం లేదు. ఇక్కడ అక్రమ వ్యాపారాలు చేసుకోండి. మాకు పర్సంటేజీలు ఇవ్వాలంటూ ఎక్సైజ్ అధికారులు నిస్సిగ్గుగా వ్యవహరిస్తున్నారు. కనిగిరి పట్టణంలో తప్ప మిగిలిన మండలాల్లో మద్యం వ్యాపారులు సిండికేట్ అయ్యారు. ఆయా వైన్ షాపుల పరిధిలో బెల్టు షాపులు నిర్వహించుకుంటున్నారు. ఎక్సైజ్ అధికారుల కనుసన్నలలో బెల్టు షాపులు నిర్వహించడం గమనార్హం. ప్రతి గ్రామంలో 3 నుంచి 5 బెల్టు షాపులు ఉన్నాయి. కనిగిరి పరిధిలోని పామూరు, పీసీపల్లి, సీఎస్‌పురం, వెలిగండ్ల, హెచ్‌ఎంపాడు మండలాల్లో వైన్ షాపు నిర్వాహకులు సిండికేట్ అయి బెల్ట్‌షాపులు నిర్వహిస్తూ, మద్యం వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా వారి వ్యాపారం సాగుతోంది. కనిగిరి పట్టణంలో ఆరు మద్యం షాపులు, కనిగిరి రూరల్‌లో మూడు వైన్ షాపులు ఉన్నాయి. కనిగిరి పట్టణంలోని ఆరు వైన్ షాపుల నిర్వాహకులను సిండికేట్ కండి ఇష్టారాజ్యంగా వ్యాపారం చేసుకోండని ఎక్సైజ్ అధికారి కొన్ని నెలలుగా వైన్ షాపుల నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్నారు. అయితే ఒకటి, రెండు షాపుల్లో మద్యం అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయి. సిండికేట్ అయితే మద్యం అమ్మకాలు ఎక్కువగా ఉన్న వైన్‌షాపుల నిర్వాహకులకు లాభాలు తక్కువవుతాయి. సిండికేట్ అయితే అన్ని షాపుల నిర్వాహకులు కలిసి వ్యాపారం చేయాల్సి ఉంటుంది. అందుకు రెండు షాపుల యజమానులు సిండికేట్ అయ్యేందుకు ససేమిరా అనడంతో ఎక్సైజ్ అధికారి ఆ వైన్ షాపు నిర్వాహకులపై వేధింపులు కొనసాగిస్తున్నారు. వైన్ షాపు వద్ద వాటర్ బాటిల్ కానీ, గ్లాసు ఉన్నా షాపులో పనిచేసే వ్యక్తులను స్టేషన్‌కు తరలించి, వారిని భయాందోళనకు గురిచేస్తున్నారు. కనిగిరి పట్టణంలో వైన్ షాపులను సిండికేట్ చేసేందుకు ఆ ఎక్సైజ్ అధికారి మరింత ఒత్తిడి తెస్తూ వ్యాపారమే ధ్యేయంగా (తరువాయి 4లో...)

# లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025తో మరింత భద్రత

## పూర్తి అధ్యయనం తరువాతే చట్ట సభ ముందుకు బిల్లు
## ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, మార్చి 11)
ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు - 2025తో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులతో పాటు ప్రజలకు మరింత భద్రత కలుగుతుందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. శాసనసభలో మంగళవారం లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లు 2025ను ప్రవేశ పెట్టిన తరువాత ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పట్టణీకరణతో పాటు వేగంగా నిర్మాణమవుతున్న బహుళ అంతస్తుల భవనాలు, ఆస్పత్రులు, వ్యాపార సముదాయాలు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ ను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్లు బిల్లు - 2025ను రూపొందించినట్లు వివరించారు. లిఫ్టులు, ఎస్కలేటర్ల వినియోగంతో ప్రమాదాలు పెరిగిపోతున్నాయని మంత్రి గొట్టిపాటి ఆందోళన వ్యక్తం చేశారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రజల భద్రత చాలా ముఖ్యమని పేర్కొన్నారు. కొత్త బిల్లు చట్టరూపం దాల్చితే లిఫ్టులు, ఎస్కలేటర్ల ప్రమాదాలను చాలా వరకు కట్టడి చేయవచ్చని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం లిఫ్టులు, ఎస్కలేటర్ల బిల్లును 2024లోనే తీసుకొచ్చిందని మంత్రి గొట్టిపాటి ఈ సందర్భంగా గుర్తు చేశారు.



**పూర్తిస్థాయి అధ్యయనం తరువాతే....**
లిఫ్టులు, ఎస్కలేటర్ల చట్టాన్నిదేశంలోని 15 రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాన్నిపూర్తి స్థాయిలో అధ్యయనం చేసిన తరువాతే ఆంధ్రప్రదేశ్ లిఫ్టులు మరియు ఎస్కలేటర్ల బిల్లు - 2025 ను రూపొందించి చట్ట సభల్లో ప్రవేశ పెట్టామని ఆయన వివరించారు. విస్తృత ప్రజా ప్రయోజనాలతో పాటు అతి ముఖ్యమైన పౌరుల భద్రత దృష్ట్యా బిల్లును చట్ట రూపంలోకి తీసుకొచ్చి అమలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా సీసీ కెమెరాల వినియోగం, డేటాను భద్ర పరచడం వంటి వాటికి సంబంధించిన అంశాలన్నింటినీ బిల్లులో పొందుపరిచామని తెలిపారు. బిల్లుకు సంబంధించి గౌరవ సభ్యులు సూచించిన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని మంత్రి తెలిపారు.

# మున్సిపల్ సిబ్బంది కొరత తీర్చండి

## అసెంబ్లీలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల



(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 11)
అమరావతిలోని అసెంబ్లీలో జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో మంగళవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం, పొదిలి మున్సిపాల్టీల్లో సిబ్బంది కొరత విషయం పై చర్చించారు. మార్కాపురం, పొదిలి మున్సిపాల్టీల్లోని అన్ని విభాగాల్లో చాలా వరకు సిబ్బంది కొరత ఉందని సభ దృష్టికి తీసుకెళ్ళారు. దీంతో చాలా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వీలైనంత త్వరగా మున్సిపాల్టీల్లోని పలు విభాగాల్లో కొరత ఉన్న సిబ్బందిని నియమించి మున్సిపాల్టీల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.



# తెప్పోత్సవాన్ని జయప్రదం చేయండి

## శివాలయం కమిటీ ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య
## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 11)
దక్షిణ కాశీగా పేరు గాంచిన పొదిలి పట్టణంలోని శ్రీ నిర్మమహేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన కోనేరులో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆయన తనయుడు కందుల విగ్నేష్‌రెడ్డిల సహాయ, సహకారాలు, దాతలు, భక్తుల కృషితో ఈ నెల 13వ తేదీ గురువారం సాయంత్రం కోనేరులో తెప్పోత్సవం నిర్వహిస్తున్నట్లు శివాలయం నూతన ప్రతిపాదిత ఛైర్మన్ ఒగ్గు వెంకట రామయ్య తెలిపారు. మంగళవారం సాయంత్రం కోనేరు వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తన పై పెట్టిన బాధ్యతను శిరసా వహిస్తూ ఎన్నో సంవత్సరాలుగా పాడుపడ్డ శివాలయానికి సంబంధించిన కోనేటిని అభివృద్ధి చేసి భక్తులకు తెప్పోత్సవం చూపించాలని ఆకాంక్షతో కోనేరు అభివృద్ధికి కృషి చేస్తున్నానన్నారు.

# భూముల పునఃపరిశీలన పటిష్టంగా చేపట్టాలి

## సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)
నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించిన భూముల పున:పరిశీలన పటిష్టంగా చేపట్టాలని సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి తెలిపారు. అమరావతి నుంచి సిసిఎల్ ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ, నిషేధిత భూముల జాబితాలో నుంచి తొలగించిన భూములు చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయ్యాయా లేదా పూర్తిస్థాయిలో పరిశీలన జరగాలన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాల్లో జరుగుచున్న రీ సర్వే ప్రక్రియ నిర్దేశించిన గడువులోపు పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. రెవిన్యూ సదస్సులో నమోదైన అర్జీలన్నింటిని సంతృప్తి స్థాయిలో పరిష్కరించాలని చెప్పారు. ఏళ్ల తరబడి ప్రజలు ఎదుర్కొంటున్న భూమి సమస్యలన్నీ పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. గౌరవ ముఖ్యమంత్రి గారి హామీల అమలుపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చుపాలన్నారు. రీ సర్వేలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు తక్షణమే పరిష్కారం చూపాలన్నారు. ఒంగోలు కలెక్టరేట్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి గౌస్ బాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..?

## వైసీపీ పై కార్పొరేటర్,
## టీఎన్ఎస్ఎఫ్ ప్రెసిడెంట్ తిప్పరపల్లి రవితేజ ధ్వజం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)
మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి అధికారంలో ఉన్న ఐదేళ్లు గుర్తుకురాని ఫీజు రీయింబర్స్మెంట్ ఈరోజు గుర్తుకొచ్చిందా అని కార్పొరేటర్ టీఎన్ఎస్ఎఫ్ ప్రెసిడెంట్ తిప్పరపల్లి రవితేజ విమర్శించారు. 12వ తేదీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువత పోరు కార్యక్రమం చేపట్టడాన్ని వారు విమర్శించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి వైసీపీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో రవితేజ మాట్లాడుతూ జోగి రమేష్ ఫీజు రీయింబర్స్మెంట్ వైఎస్ఆర్ పెట్టిన భిక్ష అంటూ విద్యార్థులను అవమానపరిచే రీతిలో మాట్లాడడం సిగ్గుచేటన్నారు. ఐదేళ్లు విద్యార్థుల ఉసురు తీసి ఈరోజు తగుదు నమ్మా అంటూ ఫీజు పోరు చేయటం దొంగే దొంగ అన్నట్టుగా ఉందన్నారు. గతంలో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్‌ను విద్యా దీవెనగా మార్చి ఏదో కొత్తగా ఈ పథకాన్ని సృష్టించినట్లు జగన్మోహన్ రెడ్డి ప్రచారం చేసుకుంటున్నాడన్నారు. 2024 (తరువాయి 4లో...)

# సిఎం చెబితే వినాలా...!

విధులు నిర్వర్తిస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బెల్ట్ షాపులు నిర్వహించినా, అధిక రేట్లకు మద్యం అమ్మినా, చర్యలు తప్పవని ప్రభుత్వం హెచ్చరిస్తున్నా ఆ మాటలు ఖాతరు చేయాల్సిన అవసరం లేదని, అవన్నీ నేను చూసుకుంటానని ఎక్సైజ్ అధికారి వ్యాపారులను ప్రోత్సహిస్తున్నారు. కానీ సిండికేట్ అయ్యేందుకు ఇతర వైన్ షాపుల నిర్వాహకులు ససేమిరా అంటున్నట్లు తెలుస్తోంది.

**బార్‌లో ఆ అధికారికి భాగమా..?**

కనిగిరిలోని పామూరు రోడ్డులో బార్ అండ్ రెస్టారెంట్ ఉంది. ఆ రెస్టారెంట్‌లో ఎక్సైజ్ అధికారికి భాగం ఉందనే ప్రచారం జోరుగా సాగుతోంది. పట్టణంలోని వ్యాపారులైన సిండికేట్ చేసి ఖరీదైన మద్యాన్ని బార్‌లో అమ్మాలనే ప్రయత్నాలు చేస్తున్నారు ఆ అధికారి. వైన్ షాపులలో తక్కువ రేటు మద్యాన్ని ఉంచి బార్‌లో మంచి మద్యాన్ని అధిక రేటుకు అమ్మాలనేది ఆ అధికారి ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. ఇప్పటికైనా ఎక్సైజ్ ఉన్నతాధికారులు ఈ సిండికేట్ వ్యవహారంపై ఇంటిలిజెన్స్ విచారణ చేపట్టి మద్యం ప్రియుల జేబులకు చిల్లులు పడకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్ ఏమన్నారంటే..**

కనిగిరి పట్టణంలో సిండికేట్ వ్యవహారంతో పాటు బార్‌లో భాగం ఉందనే ప్రచారంపై ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్‌ను వివరణ కోరగా అలాంటిది ఏమీ లేదన్నారు. ఫోన్‌లో బ్లాక్‌మెయిల్ చేస్తున్నారా అని ఫోన్ పెట్టేశారు. ఎక్సైజ్ శాఖలో జరుగుతున్న అవినీతిపై స్పందించేందుకు ఇష్టపడని ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్ మాట తప్పించే ప్రయత్నం చేయడం గమనార్హం.

# తెప్పోత్సవాన్ని జయప్రదం చేయండి

తనపై ఎంతో నమ్మకంతో తనకు ఈ పదవి కట్టబెట్టిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుటుంబానికి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పొదిలిలో తొలి సారిగా జరిగే ఈ తెప్పోత్సవాన్ని భక్తులందరూ తిలకించాలని ఆకాంక్షించారు. 13వ తేదీన జరిగే ఈ తెప్పోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దంపతులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆకాంక్షించారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ మాట్లాడుతూ 60 సంవత్సరాలకు పైగా శివాలయానికి సంబంధించిన కోనేటిని ఎవరూ పట్టించుకోలేదన్నారు.

తొలి సారిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోనేటి విషయాన్ని తెలుసుకుని ఊరికి ఈశాన్య భాగన ఉండే ఈ కోనేటిని బాగు చేసినట్లైతే ఊరు బాగుంటుందనే ఆలోచనతో ఆయన సూచనల మేరకు కోనేటిని తెప్పోత్సవానికి సిద్ధం చేయడం జరిగిందన్నారు. తెప్పోత్సవానికి భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ముందుగా తెప్పోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భవాని పెద్ద వెంకట శ్రీనివాసరావు, చీతిరాల నాగేశ్వరరావు, పెరుమాళ్ళ చెంచు నారాయణ, చేపూరి నాగరాజు, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని, సామి రాజా, మాచర్ల, తదితరులు పాల్గొన్నారు.

# మిరప పంటను పరిశీలించిన ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, మార్చి 11)

మండలంలోని భూపతిపల్లి, బొందలపాడు గ్రామాల యందు మంగళవారం పొలంపిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి దేవిరెడ్డి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన రైతులతో కలిసి మిరప పంటను పరిశీలించి సస్యరక్షణ చర్యల గురించి తెలిపారు. భూపతిపల్లి, బొందలపాడు గ్రామాల రైతుసేవాకేంద్రాల యందు గ్రామసభలు నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభలలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, మే నెల యందు రైతులు తమ పొలాల యందు లోతు దుక్కులు చేసుకోవాలని, భూమి సారవంతమవ్వాలంటే పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుము, పిల్లిపేసర వంటి పైర్లు వేసుకోవాలని తెలిపారు. ఈ పచ్చిరొట్ట విత్తనాలు కూడా ప్రభుత్వం సబ్సీడీపై ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొందలపాడు, భూపతిపల్లి రైతుసేవా కేంద్రం సిబ్బంది రమణీ, ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పుడు గుర్తుకు వచ్చిందా..?

జనవరిలో విడుదల చేయాల్సిన ఫీజుల బకాయిలు జగన్ ఇవ్వకుండా ఎగ్గొడితే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆ బకాయాలన్నీ విడుదల చేసి విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చేశారని అన్నారు. ఫీజు రీయేంబర్స్ మెంట్ ఎగ్గొట్టిన జగన్మోహన్ రెడ్డికి వారి పార్టీ నాయకులకు యువత పోరు చేసే అర్హత ఉందా అని ప్రశ్నించారు. యువతను విద్యార్థులను రైతులను మోసగించిన పాపానికే 11 సీట్లు కట్టబెట్టారని, ఇకనైనా బుద్ధి తెచ్చుకొని ప్రజలను తప్పుదోవ పట్టించే ఇటువంటి దొంగ దీక్షలను వాయిదా వేసుకోవాలని హెచ్చరించారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత వివిధ కళాశాలలో నిలిచిపోయిన పది లక్షల మంది విద్యార్థులు సర్టిఫికెట్లను విద్యార్థులకు అందజేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని, ఇప్పటికే కూటమి ప్రభుత్వం 788 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించిందని తెలిపారు. ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకపోవడంతో ఎస్సీ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ విద్యార్థులను కాలేజీలకు దూరమయ్యారని, వారి ఆగ్రహావేశాలకు జగన్ ప్రభుత్వం మట్టి కరిచిందని విమర్శించారు. జనరల్ సెక్రటరీ ఎస్.కె భాష, వైస్ ప్రెసిడెంట్ లలిత్, టౌన్ స్పోక్స్ పర్సన్ జగదీష్ వరకాల, టిఎన్ఎస్ఎఫ్ సెక్రటరీ పవన్, టిడిపి నాయకులు ఆవుల మణికుమార్, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు కుర్రా దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మైనార్టీలకు రక్షణ లేదా?

## అంగన్వాడీ టీచర్ కుటుంబాన్ని ఆదుకోండి సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్దుల్ సత్తార్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

నకరికల్లు పాపిశెట్టి పాలెంకు చెందిన అంగన్వాడీ టిచర్ ఆత్మహత్యకు పాల్పడి చికిత్స పొందుతూ చనిపోయిన వార్త తెలుసుకుని సోషియల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అబ్దుల్ సత్తార్ దిగ్భ్రాంతి చెందారు, చిరువుద్యోగి పై కుటమి నాయకుల దాడి సిగ్గుచేటని, ఈ సంఘటనపై రాష్ట్ర నాయకులు స్పందించాలని అన్నారు. చంద్రబాబు విజనరి ఉన్న నాయకులని, ఈ సంఘటనపై తగిన విచారణ చేసి దోషులను శిక్షించాలని, కూటమి నాయకులను, అదుపులో ఉంచుకోవాలని అన్నారు. టీచర్ ఫాతిమా కుటుంబాన్ని మంత్రులు, ఎవరూ పరమర్శించకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందని అన్నారు, వెంటనే ఫాతిమా కుటుంబానికీ పాతిక లక్షలు చెల్లించాలని, ఆమె కుటుబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ రాష్ట్రంలో మైనార్టీల మీద దాడులు పెరుగుతున్నాయని మరో ఉత్తర భారతదేశం కాకముందే దోషులను అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు.

# విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన ఘనత జగన్‌ది

## టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)




యువత భవితను దెబ్బతీసింది, విద్యార్థుల జీవితాలను నాశనం చేసిన ఘనత సైకో జగన్ ది అని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ గౌస్ భాష అన్నారు. మంగళవారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ 'యువ పోరుతో' దొంగాట ఆడుతున పులివెందుల ఎమ్మెల్యే జగన్ రూ.4, 271కోట్లు ఫీజు, వసతి దీవెన బకాయిలు పెట్టింది జగన్ ప్రభుత్వమేనని ఎద్దేవా చేశారు. 2014–19 మధ్య చంద్రబాబు ప్రభుత్వం 16లక్షల మంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ఇచ్చారు. దాన్ని జగన్ 9 లక్షల మందికే కుదించి 7లక్షల మంది విద్యార్థులకు అన్యాయం చేశారు. 6 లక్షల మందికి చంద్రబాబు ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వగా, దాని జగన్ ప్రభుత్వం రద్దు చేసి యువతకు ద్రోహం చేశారు. 2.30లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ , ప్రతి ఏటా జనవరిలో జాబ్ కేలండర్, మెగా డీఎస్సీ హామి పై, జగన్ మాట తప్పి, మడమ తిప్పారు. కమిషన్ల కోసం పరిశ్రమల పై దాడులు చేసి, జగన్ ప్రభుత్వం పెట్టుబడుల్ని పొరుగు రాష్ట్రాలకు తరిమేసి నిరుద్యోగం పెంచింది. బీసీ, ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సబ్ ప్లాన్ నిధులు ఓక (లక్ష) కోట్లు దారి మళ్లించి. స్వయం ఉపాధి పథకాలు నీరుగార్చారు. రాజకీయ స్వార్థంకోసం స్కిల్ డెవప్మెంట్ సెంటర్ల పై దుష్ప్రచారం చేసి వాటిని నాశనం చేసి నిరుద్యోగం తెచ్చారు. కేంద్ర ప్రభుత్వ పీరియాడిక్ లెబోర్ ఫోర్స్ సర్వే ప్రకారం పట్టభద్రులు నిరుద్యోగం 24% జగన్ పాలనలో పెరిగి దేశం లో ఏపీ మొదటి స్థానంలో చేరింది.(ఎన్ సి ఆర్ బి ) నివేదిక ప్రకారం జాగన్ పాలనలో 2,100 నిరుద్యోగులు ఆత్మహత్యల పాలయ్యారు. గంజాయి, డ్రగ్స్ తో,జగన్ పాలనలో యువత భవిత నాశనం అయింది. ఉద్యోగాల కల్ప వృక్షం చంద్రబాబు గారే... యువత భవిత లోకేష్ తోనే సాధ్యం.2014 –19 మధ్య చంద్రబాబు పాలనలో ప్రభుత్వ, ప్రయివేటు రంగం లో 12లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించారు.2014 ఏపీ లో ఐటి లో 5 వేల ఉద్యోగాలు మాత్రమే ఉండగా...2019 నాటికి ఐటి మంత్రి నార లోకేష్ గారు 35, 000 పెంచారు. సైబరాబాద్ లో ఉమ్మడి రాష్ట్రంలోని 23 జిల్లాల యువతకు 30 లక్షల ఉద్యోగాలు, ఉపాధి లభించింది.16,347 ఉపాధ్యాయ నియామకాలు జూన్ లోపు చేస్తాం అని లోకేష్ ప్రకటించారు.6,100 పోలీసు నియామకాల చేయబోతున్నారు.9 నెలల్లోనే 6.5లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించారు. నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పనకు కృషి జరుగుతున్నది. నైపుణ్య ఘననకు ఇన్ఫోసిన్ తో ఒప్పందం జరిగింది.2 లక్షల మందికి విదేశాల్లో ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నది... యువ పోరు పేరుతో మరో సారి యువతను మోసం చేసే జగన్ నాటకం ఆడుతున్నారు. ఉద్యోగాల కల్పన చంద్రబాబుకే సాధ్యం.యువత భవిత లోకేష్ బాబు తోనే సాధ్యం. జగన్ మోహన్ రెడ్డికి , కూటమి ప్రభుత్వ అభివృద్ధి చూసి, ఓర్చుకోలేక, బెంగళూరు నుండి ఎప్పుడో ఒక్కసారి వచ్చి రెచ్చగొడుతున్నారు. ప్రజలు మీకు 11 స్థానాలు ఇచ్చే సరికి, జగన్ కీ ఏం చెయ్యాలో అర్థం కాక పిచ్చి పట్టి తిరుగుతున్నారు. మీరు ఎన్ని చేసినా ప్రజలు మిమ్మలిని నమ్మే పరిస్థితిలో లేరు జగన్ అని గౌస్ బాషా హితవు పలికారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో యువత పోరు

## నెల్లూరు నగర వైసీపీ నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 11)

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో యువత పోరు వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు అన్ని జిల్లా కేంద్రాలలో మార్చి 12వ తేదీన (బుధవారం) యువత పోరు కార్య క్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఇందుకు సంబంధించి నెల్లూ రు జిల్లా యువత పోరు కార్యక్రమంలో భాగంగా మార్చి 12వ తేదీన ఉదయం 10 గంటలకు నెల్లూరు నగరంలోని వీఆర్సీ సెంటర్ లో అంబేద్కర్ బొమ్మ వద్ద నుంచి యువత, విద్యార్థులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ వరకు వెళ్ళి, కలెక్టర్‌కి వినతి పత్రం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

# కొండపిలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు

## చాలా రోజుల తర్వాత సైడ్ కాలువల్లో పూడికతీత పనులు





(షణ్ముఖ వెలుగు, కొండపి, మార్చి 11)

మండల కేంద్రమైన కొండేపి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మంగళవారం పారిశుధ్య కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహిస్తున్నామని వారం రోజుల్లోపు కొండపి గ్రామంలోని అన్ని ప్రధాన రహదారుల్లో సైడ్ కాలవల్లో పూడికలు తీపిస్తామని సెక్రటరీ రామ్మోహన్ తెలిపారు. ప్రధానంగా ఎస్సీ కాలనీలు జార్లపాలెం వెళ్లే రోడ్లు సైడ్ కాలువలో పూడిక తీయడం జరిగిందని అన్నారు. గ్రామంలో నెలకు ఒకసారి మురికి కాలువలో చెత్తను తొలగిస్తూ దోమల నివారణకు హ్యాబిట్ పిచికారి చేయడం జరుగుతుందన్నారు. కొండపి గ్రామంలో ప్రతి బజార్ నందు బ్లీచింగ్ చల్లటం పారిశుధ్య కార్మికుల ద్వారా చేస్తున్నామని సెక్రటరీ రామ్మోహన్ తెలిపారు. సీజనల్ వ్యాధులు దోమల ప్రబలకుండా గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని కొండపి సెక్రెటరీ రామ్మోహన్ తెలిపారు.

# మానవతకు కాటూరి వెంకటనారాయణ బాబు రూ.1,10,116 విరాళం





(షణ్ముఖ వెలుగు, పొదిలి, మార్చి 11)

పొదిలిలోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ భవన నిర్మాణానికి మాజీ జెడ్పీటీసీ సభ్యుడు, మానవతా డైరెక్టర్ కాటూరి వెంకటనారాయణ బాబు, మాజీ సర్పంచ్ కాటూరి మాధురి దంపతులు రూ.1,10,116లు విరాళంగా అందజేశారు. మంగళవారం మానవత కొత్త భవనం వద్ద నగదును మానవతా కమిటికి అందజేశారు. విరాళం అందజేసిన కాటూరి వెంకట నారాయణబాబును మానవతా సంస్థ ప్రతినిధులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మానవత సంస్థ జిల్లా కార్యదర్శి కె ఎలమందరెడ్డి, పొదిలి కన్వీనర్ కల్లం వెంకటసుబ్బారెడ్డి, మానవతా సంస్థ పొదిలి అధ్యక్షులు సామంతపూడి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బండి అశోక్, కోశాధికారి సోమిశెట్టి చిరంజీవి, ప్రతినిధులు భవాని శ్రీనివాసులు, తానికొండ వెంకట్రావు, వెంకటేశ్వరరెడ్డి, బాజీ, తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ

## జిల్లా పోలీసులను అభినందించిన ఎస్పీ దామోదర్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

మార్చి 4 నుండి 9 తేదీల్లో బెంగుళూరులో 45వ నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025 పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ తరపున 30 ప్లస్ ఏజ్ గ్రూప్ విభాగంలో పోలీసులు వివిధ విభాగాలలో తమ ప్రతిభను చాటుకున్నారు. నేషనల్ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచి పలు పతకాలు కైవసం చేసుకున్న ఆర్ఎస్సై సురేష్, కానిస్టేబుల్‌ను జిల్లా ఎస్పీ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి సర్టిఫికెట్స్ , మెడల్స్‌ను అందజేశారు. నేషనల్ అథ్లెటిక్స్ పోటీలలో పతకాలు సాధించిన ఏఆర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఎస్సై సురేష్ 100ఎం, 200ఎం పరుగులలో 2 సిల్వర్ మెడల్స్, 4100, 4. 400 మీటర్ల రిలేలో 2 బ్రాంజ్ మెడల్స్, కె శ్రీనివాసరావు (పీసీ973) 4.100, 4.400 మీటర్ల రిలేలో రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంకితభావం, పట్టుదల, కృషి ఫలితంగానే ఈ విజయం సాధ్యమైందని, ఒకవైపు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూనే మరోవైపు క్రీడల పట్ల ఆసక్తితో నిరంతరం ప్రాక్టీస్ చేస్తూ పతకాలు సాధించి ప్రకాశం జిల్లా పోలీస్ శాఖ ఖ్యాతిని ఇనుమడింపజేయడం గొప్ప విషయమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరక దృఢ త్వాన్ని పెంపొందిస్తాయన్నారు. క్రీడల్లో పాల్గొనడం వలన క్రమశిక్షణ, సమయపాలన, పోటీతత్వం వంటి లక్షణాలు అలవడతాయని, విధి నిర్వహణలో ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడతాయన్నారు. జిల్లా పోలీస్ శాఖలో ప్రతిభ గల పోలీస్ సిబ్బంది క్రీడలలో పాల్గొనాలన్నారు. క్రీడలలో వారికి ప్రోత్సాహం అందిస్తూ అన్ని విధాలా సహకారం అందిస్తామన్నారు. వారితో భవిష్యత్తులో కూడా మరిన్ని విజయాలు సాధించాలని, పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఐటి కోర్ సీఐ సూర్యనారాయణ, ఆర్ఐ రమణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.






# రాజీనామా చేసి మళ్లీ పోటీకి సిద్ధపడాలి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 11)

నెల్లూరులో 54 డివిజన్లో గెలిచిన కార్పొరేటర్లు ఎలా గెలిచారు అందరికీ తెలిసిందే. కంప్లైంట్ చేసిన ఛోటా నాయకులు ఇప్పుడు రాజీనామా చేసి మళ్ళీ పోటీకి సిద్ధపడాలని కోరుకుంటున్నామంటున్నట్లు టీడీపీ నాయకులు వాపోతున్నారు. మా నాయకుడు పెద్ద తండ్రి పెద్ద ఉద్ధరించాడు కాబట్టే 151 సీట్లు వచ్చాయన్నారు. అదే ప్రజలు 11తో బుద్ధి చెప్పిన మాట మర్చిపోయారని గుర్తు చేశారు. చట్టం మీద నమ్మకం ఉందంటూ వై సిపి కార్పొరేటర్లు,నాయకులు ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎందరి దిష్టిబొమ్మలు తగలబెట్టారో మీ దాకా వస్తే అదేదో ఊహకందని విషయం అయినట్టు ఫిర్యాదుల ఇవ్వటం హాస్యాస్పదమని ఎద్దేవా చేశారు.

# నేడు వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 11)

ఉలవపాడులోని వైస్ రాజశేఖరరెడ్డి విగ్రహం దగ్గర బుధవారం మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గ ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. మండలంలోని ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలోని వివిధ హోదాలో ఉన్న నాయకులు, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ ఈ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరుతున్నట్లు వైసీపీ ఉలవపాడు మండల నాయకులు తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో పాల్గొన్న మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 11)

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 41వ డివిజన్ లో కోటి 63లక్షల రూపాయిల వ్యయంతో వివిధ అభివృద్ధి పనులకు స్థానిక ప్రజలతో కలసి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు నగర మాజీ మేయర్ నందిమండలం భానుశ్రీ. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గమ్మకు ఎమ్మెల్యే ఇంటూరి దంపతుల ప్రత్యేక పూజలు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 11)

విజయవాడలో ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారిని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు ఈరోజు దర్శించుకున్నారు. తమ పెళ్లిరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, కనకదుర్గమ్మ తల్లి ఆశీస్సులు పొందారు.



# పోతురాజు కాలువలో పూడిక, జమ్మ తొలగించాలి

## దోమల బారి నుంచి ప్రజలను కాపాడాలి
## సీపీఎం ప్రజా చైతన్య యాత్ర ఒంగోలు నగర కమిటీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

సత్యనారాయణపురం ఎంపియుపి పాఠశాల నిర్మాణం రెండు సంవత్సరాల నుండి నత్తనడకన నడుస్తుంది. బాలికలకు మరుగుదొడ్ల అవసరాన్ని చుట్టుపక్కల ఇల్లు తీరుస్తున్నాయి. 25 ఏళ్లగా నివాసం ఉంటున్న చైతన్య కాలనీ, జయప్రకాష్ కాలనీలకు నీళ్ళ పైప్ లైన్, రోడ్లు, కాలువలు లేక అసౌకర్యాల మధ్య మగ్గుతున్నారు. కాలువలు శుభ్రం చేయని కారణంగా దోమల బెడదతో అనారోగ్యాల బారిన పడుతున్నారని సీపీఎం ప్రజా చైతన్య యాత్ర ఒంగోలు నగర కమిటీ తెలిపింది. సత్యనారాయణపురం బాలకృష్ణాపురం కరవాదివారివేది, 60అడుగుల రోడ్డు, చంద్రయ్య నగర్, నెహ్రూ నగర్ ఎక్స్‌టెన్సన్, జయ ప్రకాష్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, చైతన్య కాలనీ శ్రీరామ్, శ్రీరామ్ కాలనీ, మారుతీ నగర్, తదితర ప్రాంతాల్లో కమిటీ మంగళవారం పర్యటించారు.

### సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం
### సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య

సిపిఎం ప్రజా చైతన్య యాత్రలో భాగంగా మార్చి 11వ తేదీన ఒంగోలు నగరంలోని పలు కాలనీలను యాత్ర బృందం పర్యటించింది. యాత్రలో పాల్గొన్న సిపిఎం సీనియర్ నాయకులు వై సిద్దయ్య పాల్గొని



మాట్లాడుతూ...జిల్లా కేంద్రమైన ఒంగోలులో ప్రజలు ఇన్ని సమస్యలు ఎదురుకోవడం చూస్తుంటే జిల్లా అభివృద్ధి ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది అన్నారు. కనీస అవసరాలైన మంచినీరు అందించలేకపోవడం పాలకుల వైఫల్యానికి నిదర్శనం. పాలకులు పేదలను కేవలం ఓట్ల కోసం వ ా ( త ే ం ఉపయోగించుకుంటున్నారు మరల ఐదేళ్ల వరకు వాళ్ల వద్దకు రావటం లేదు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని తెలిపారు. యాత్ర నాయకులు చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ..సత్యనారాయణపురం ఎంపియుపి పాఠశాల నిర్మాణం ఈ వేసవిలోనే పూర్తి చేసి ఈ ప్రాంత విద్యార్థులకు అన్ని వసతులతో



కూడిన విద్యను అందించాలని డిమాండ్ చేశారు. కారవది వారి విధిలో విరిగిన, వొంగిపోయిన కరెంటు స్తంభాలు తొలగించి కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. సత్యం థియోటర్ ఎదురుగా వున్న ఆటో స్టాండ్ ఖాళీ స్థలంలో మందుబాబులు విహారం చేస్తున్నారు, వీరి వలన భయాందోళన కలుగుతుందని ప్రజలు బృందం దృష్టికి తీసుకువచ్చారు. చైతన్య కాలనీ, జయ ప్రకాష్ (యక్స్ టెన్సెన్) కాలనీల మంచినీళ్లు ట్యాంకులు ద్వారా ప్రతి నాలుగు రోజులకు ఒకసారి ప్రతి ఇంటికి సరిపడినన్ని నీళ్లు ఇవ్వాలని, నీటి పైప్ లైన్, రోడ్లు, కాలువలు ఏర్పాటు చేయాలి, పన్నులు వేయాలని, రేషన్ ప్రజలు వుండే సమయాల్లో అన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోతురాజు కాలువ పక్కనే ఉన్న కాలనీలన్నీ తీవ్రమైన దోమల సమస్యలు ఎదుర్కొంటున్నారు తక్షణమే పోతరాజు కాలువ లో ఉన్న చెత్తను జమ్మును తొలగించి మురుగు పారటానికి అవసరమైన పనులు చేయాలన్నారు. నెహ్రూ కాలనీ చివరిలో రోడ్లు, కాలువలు ఏర్పాటు చేయాలన్నారు. అన్ని ప్రాంతాల్లో కుక్కలు ద్వారా సమస్యలు ఎదురవుతున్నాయని యాత్ర దృష్టికి ప్రజలు తీసుకువచ్చారన్నారు. యాత్రలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కంకణాల రమాదేవి, వి బాలకోటయ్య, నగర పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు జి.రమేష్, నాయకులు తంబి శ్రీనివాసులు, హుస్సేన్, మహేష్, బీవీ రావు, ఆదిలక్ష్మి, రాజేశ్వరి, బాబు, వెంకటేశ్వర్లు, వినోద్ పాల్గొన్నారు.

# వైద్యశాస్త్రానికి నోబెల్ బహుమానం పెన్సిలిన్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి వారి కార్యాలయంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి ఛాంబర్ నందు డాక్టర్ టి.వెంకటేశ్వర్లు నోబెల్ ప్రైజ్ అవార్డు గ్రహీత అలెగ్జాండర్ ఫ్లెమ్మింగ్ జీవశాత్రవేత్త, వైద్య రసాయన శాస్త్రవేత్త వర్ధంతి సందర్భంగా వారు కనిపెట్టిన పెన్సిలిన్ యాంటీ బయాటిక్ ఇంజెక్షన్ వలన కొన్నిలక్షల మంది ప్రాణాలను కాపాడగలిగారని వారి సేవలను స్మరించుకోనున్నట్లు తెలిపారు. వైద్యశాస్త్రంలో అద్భుతమైన యాంటీబయాటిక్ మందుగా పేరుపొందిన పెన్సిలిన్ పేరు చెప్పగానే అలెగ్జాండర్ ఫ్లెమింగ్ దాన్ని కనిపెట్టినట్టు గుర్తొస్తాడు. 1945లో వైద్యశాస్త్రానికి నోబెల్ బహుమానం ఈ పెన్సిలిన్ కనుగొన్నందుకు ఫ్లెమింగ్‌తో పాటు హెవార్డ్ ఫ్లోరె, ఎర్నెస్ట్ చెయిన్ అనే మరో ఇద్దరు శాస్త్రవేత్తలకు కూడా ఇచ్చారు. మొదటి ప్రపంచ యుద్ధం మొదలవడంతో సైనికులకు చికిత్సలు చేసే బృందానికి నాయకత్వం వహించాడు. గాయాలకు సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షన్ సోకి చాలా మంది సైనికులు చనిపోవడాన్ని గమనించిన ఫ్లెమింగ్, యుద్ధానంతరం బ్యాక్టీరియాపై పరిశోధనలు చేయసాగాడు. వాటిలో భాగంగా 'స్టెఫైలో కోకి' సూక్ష్మజీవులపై పరిశోధన చేస్తుండగా ఓ రోజున చిన్న పొరపాటు జరిగింది. ఆ బ్యాక్టీరియా ఉన్న పాత్రలను బల్లపై పెట్టి మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయాడు. తరువాతి రోజు వచ్చి చూస్తే బయటి వాతావరణం ప్రభావం వల్ల ఓ పాత్రలో నీలిరంగులో బూజులాంటి తెట్టు (ఫంగస్) కట్టి ఉండడం గమనించాడు.

చిత్రంగా ఆ బూజు ఆశించినంత మేరా పాత్రలో సూక్ష్మజీవులు నాశనమై కనిపించాయి. అంటే ఆ బూజులో సూక్ష్మజీవులను చంపే పదార్థమేదో ఉందని గమనించారు. దాంతో ఫ్లెమింగ్ దానిపై పరిశోధనలు చేసి చిన్న కుంచెలాగా ఉండే పదార్థాన్ని వేరుచేయగలిగాడు. లాటిన్‌లో పెన్సిలియమ్ అంటే చిన్న కుంచె అనే అర్థం ఉండడంతో దానికి 'పెన్సిలిన్' అని పేరు పెట్టాడు. దాన్ని 1928లో కనిపెట్టగా, మరిన్ని పరిశోధనలు చేసి ఓ మందుగా మార్చి వాడుకలోకి తీసుకు రావడానికి 17 సంవత్సరాలు పట్టింది. దీంతో యాంటీబయాటిక్ యుగానికి నాంది పలికినట్టయిందన్నారు. ఈ కార్యక్రములో కపురం శ్రీనివాసుల రెడ్డి మానవతా స్వచ్ఛంద సంస్థ కన్వీనర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యనిర్వాహక సభ్యులు నోబెల్ ప్రైజ్ అవార్డు గ్రహీత అలెగ్జాండర్ ఫ్లెమ్మింగ్ శాస్త్రవేత్త ప్రపంచానికి పెనిసిలిన్ ఇంజక్షన్ ద్వారా సేవలను కొనియాడినారు. ఈ కార్యక్రంలో డాక్టర్ భగీరధి యన్‌సిడి నోడల్ అధికారి డాక్టర్ వాణిశ్రీ, డిపియమ్ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్, గీతాంజలి, పరిపాలన అధికారి డి శ్రీనివాసులు, మాస్ మీడియా అధికారి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కిలో పొగాకు ధర రూ.280

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మార్చి 11)

26వ వేలం కేంద్రంలో మంగళవారం గరిష్ట ధర 280 పలకగా కనిష్ట ధర రూ. 278 పలికింది. సరాసరి ధర 279.63 రూపాయలు. మండలంలోని తిమ్మపాలెం గ్రామం నుంచి 27 బేళ్లు వేలానికి రాగా 27 బేళ్లు కొనుగోలు చేశారు.



# విశాఖ ఉక్కును రక్షించుకుందాం

## 14వ తేదీన సంఘీభావ కార్యక్రమంలో పాల్గొనండి
## వామపక్షాలు అఖిలపక్ష ట్రేడ్ యూనియన్ల పిలుపు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

వామపక్షాలు అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం సిపిఐ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కుని రక్షించుకోవాలంటే గతంలో చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకొని ప్రజల్ని కదిలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు రక్షణకు పాటుపడకుండా కార్పొరేట్‌కి అప్పగించే పనిలో నిమగ్నమై ఉందన్నారు. 15 వేల కోట్లు ఏమాత్రం సరిపోని పరిస్థితిలో ఉంది. ఉద్యోగుల జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితిలో ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్షవాదులు కార్మిక సంఘాలు అభ్యుదయలు మొత్తం కదిలి విశాఖ ఉక్కుని రక్షించుకోవాలని చెప్పి కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ విశాఖ ఉక్కుని రక్షించుకోవడానికి 1400 రోజులు పైగా పోరాటం కొనసాగుతుంది పోరాట స్ఫూర్తి తోటి 14 తేదీన ఉదయం 10 గంటలకు ఒంగోలు సాగర్ సెంటర్లో సంఘీభావ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంఘీభావ కార్యక్రమంలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఒకపక్క కేంద్ర ప్రభుత్వం ముడి సరుకు ఇవ్వకుండా ఉద్యోగాలు వేతనాలు ఇవ్వకుండా అక్కడ అనేక ఇబ్బందులకు గురిచేస్తుంది. కావాలనే కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు నుంచి ఉద్యోగులు అంతా బయటికి వెళ్లిపోతే ఆటోమేటిగ్గా మూసివేత తప్పదనే అభిప్రాయంతో కేంద్ర ప్రభుత్వం వ్యవ హరిస్తుంది.

రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా మాట్లాడలేని పరిస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో విశాఖ ఉక్కును రక్షించుకోవాలంటే పోరాటాలు తప్ప మరొక మార్గం లేదు. అందుకనే విశాఖ ఉద్యమంలో వామపక్షవాదులు ట్రేడ్ యూనియన్లు అభ్యుదయవాదులు మొత్తం పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తున్న సంగతి మనందరికీ తెలుసు. అందుకని రాష్ట్రవ్యాప్తంగా సంఘీభావ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని జీవి కొండారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు నగర ఉపాధ్యక్షులు దామా శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు , జిల్లా నాయకులు శ్రీరామ శ్రీనివాసరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి ఆర్ మోహన్, జిల్లా కార్యదర్శి ఎంఎస్ సాయి, సిపిఐ ఎంఎల్ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి లలిత కుమారి, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## త్వరలోనే పెండింగ్‌లోని ఉపాధి హామీ పథకం బిల్లులు

### రూ.148.22 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించేలా ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు చొరవ



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 11)

2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వంలో పనులు చేసి ఇంతకాలం బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న వారందరికీ త్వరలోనే న్యాయం జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులు చెల్లించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అందుకోసం వినుకొండ నియోజకవర్గం పరిధిలో వైకాపా ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన, ఆన్‌లైన్ నుంచి తొలగించిన వివరాలు మొత్తం క్రోడీకరించి న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంగళవారం అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు చీఫ్ విప్ జీవీ. గత తెలుగుదేశం ప్రభుత్వంలో వినుకొండ నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు మొత్తం రూ. 148.22 కోట్లు విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకు సంబంధించి ఎంపీడీవోల ద్వారా మండలాల వారీగా కూడా వివరాలు సేకరించి పల్నాడు జిల్లా డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తికి పంపించామన్నారు. వినుకొండలో 249 పనులకు రూ.19.29కోట్లు, నూజెండ్లలో 336 పనులకు రూ.32.73 కోట్లు, ఈపూరులో 342 పనులకు రూ.30.60 కోట్లు, బొల్లాపల్లిలో 150 పనులకు రూ.16.57కోట్లు, శావల్యాపురంలో 323 పనులకు రూ.49.03కోట్లు చెల్లించాల్సి ఉన్నట్లు తేలిందన్నారు. కేవలం రాజకీయ కక్షతో ఆ బిల్లులన్నీ ఆపేసిన వైకాపా ప్రభుత్వం వాటిల్లో కొన్నింటిని ఆన్‌లైన్ నుంచి కూడా తొలగించి అకౌంట్‌లు క్లోజ్ చేసిందన్నారు. ఇప్పుడు డ్వామా పీడీ ద్వారా ఆ వివరాలన్నీ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్‌కు పంపామని, అక్కడి నుంచి ఫైల్ ఢిల్లీకి పంపి మళ్లీ వివరాలన్నీ ఆన్‌లైన్‌కు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి డా.పెమ్మసాని చంద్రశేఖర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సహాయ సహకారాలతో త్వరలోనే పెండింగ్ బిల్లులు చెల్లిందుకు అవకాశం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రైతు సేవ కేంద్రంలో రైతులతో డీఆర్డిఏ పీడీ సమావేశం

### ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోండి ఉడత హజరతయ్య





(షణ్ముఖ వెలుగు, చేజర్ల, మార్చి 11)

మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో మంగళవారం డిఆర్డిఏ పిడి నెల్లూరు వారు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు పలు సూచనలు చేశారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. మండలంలో 10 పీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.రైతులు ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని అమ్ముకుంటే ప్రభుత్వ గిట్టుబాటు ధర రైతులు పొందవచ్చని అలాగే దళారులు ప్రభుత్వం ఇచ్చే ధర కంటే ఎక్కువ ఇస్తే తీసుకోండి కానీ తక్కువ ధరకు మాత్రం అమ్ముకోవద్దని ఆమె తెలిపారు.రైతులు ధాన్యాన్ని అమ్ముకునేటప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన పద్ధతుల ప్రకారం పాటిస్తే రైతులు నష్టపోకుండా ఉంటారని సరైన గిట్టుబాటు ధర అందుతుందని ఆమె తెలిపారు.రైతులందరూ ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో బి.మురళి సాగునీటి సంఘం అధ్యక్షులు మరియు గొల్లపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు ఉడత హజరతయ్య మండల టిడిపి అధ్యక్షులు రావి లక్ష్మీ నరసారెడ్డి బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు కుంకు బాలయ్య నాయుడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి విజయ లలిత ఏపిఎం సృజన పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## బీద రవిచంద్రకు శుభాకాంక్షలు తెలియజేసిన కొట్టే



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 11)

నెల్లూరు జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు బీద రవిచంద్ర రెండోసారి ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా విజయవాడ నందు జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి, ఉదయగిరి నియోజకవర్గం కొట్టే వెంకటేశ్వర్లు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవిచంద్ర భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు.

# జగన్‌రెడ్డి పాలనలో నలిగిన పోలీస్ చట్టాలు



### నిస్సహాయులుగా మిగిలిపోయిన ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు
### అక్రమ మైనింగ్ దందాను రెడ్ హ్యాండెడ్‌గా పట్టించినా చర్యలు లేవు
### ప్రమాదకరమైన పేలుడు పదార్థాలు వెలుగు జూసినా పట్టించుకున్నవారు కరువు
### అప్పటి మంత్రి ప్రోద్బలంతో పోలీసులే నాపైకి హిజ్రాలు, రౌడీలను ఉసిగొల్పారు
### గ్రావెల్ అక్రమ దందా కోసం ఏకంగా ఒంగోలు ఎంపీ మాగుంట సంతకం ఫోర్జరీ
### వైసీపీ ఐదేళ్ల పాలనలో లెక్కకు మించి దుర్మార్గాలు
### ముగ్గురు అమాయకులను బలితీసుకున్న ఎస్ఐ కరిముల్లా పై సీఐడీతో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
### అసెంబ్లీలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 11)

వైసీపీ ప్రభుత్వ హయాంలో హెూం శాఖ తాడేపల్లి, యల్లహంక ప్యాలెస్‌లలో, లోటస్ పాండ్‌లో ఉండిపోయిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ పోలీసు చట్టాలు వైసీపీ నాయకుల కాళ్ల కింద నలిగిపోయాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. ఐఏఎస్, ఐపీఎస్‌ల హక్కులు, అధికారాలు నిర్వీర్యమైపోయాయి. ఐదేళ్లలో జరిగిన అనేక దారుణాలను కళ్లారా చూశాం..నాపైనా 18 అక్రమ కేసులు బనాయించారు. రేయింబవళ్లు పోలీస్ స్టేషన్లలో కూర్చోబెట్టారు. ఎన్నో అనుభవించామని ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. రాజకీయాల్లో అనేక ఆస్తులు పోగొట్టుకున్న నేను నా సొంత పొలం 2.30 ఎకరాలు అమ్ముకుంటే, దానిపైనా నాన్ బెయిలబుల్ కేసు పెట్టి స్టేషన్‌లో కూర్చోబెట్టారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గం పొదలకూరు మండలంలోని రుస్తుం మైన్‌కు డిసెంబర్ 2వ తేదీ, 16వ తేదీ వెళ్లాను. సుమారు 14 భారీ ప్రొక్లెయిన్లు, 30 డంపర్లు అక్రమ మైనింగ్ చేస్తున్నాయి అన్నారు. అక్రమ మైనింగ్‌లో భాగంగా చేస్తున్న బ్లాస్టింగులతో ఇళ్లన్నీ కదిలిపోయి తాము పడుతున్న కష్టాలను చెప్పి స్థానిక గిరిజనులు బోరుమన్నారని వివరించారు. డిసెంబర్ 16వ తేదీన అదే మైన్‌లో సత్యాగ్రహ దీక్ష చేపట్టాను. జరుగుతున్న దారుణాలను కళ్లారా చూశానని పేర్కొన్నారు. అక్కడి నుంచే ప్రధాన మంత్రికి, కేంద్ర మైనింగ్ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి, మైనింగ్ సెక్రటరీకి ఫిర్యాదులు పంపామని తెలిపారు. జనవరి 1న స్టేట్ మైనింగ్ సెక్రటరీ అధికారి ద్వివేది స్పందించి మైనింగ్ ఆపారని తెలిపారు. నేను సత్యాగ్రహ దీక్షలో ఉన్నప్పుడు నాపైకి రెండు బస్సుల్లో హిజ్రాలను, మరో రెండు బస్సుల్లో రౌడీలను పంపారు. మొత్తంగా నాలుగైదు వందల మంది హిజ్రాలు, రౌడీలను నాపైకి ఉసిగొల్పారు..పోలీసులు కూడా వారికే సపోర్టుగా నిలిచారు. ముందు హిజ్రాలను పంపి వెనక పోలీసులు వచ్చారు. అడవిలో నేను చేపట్టిన సత్యాగ్రహ దీక్ష శిబరాన్ని తొలగించమని పోలీసులు బలవంతం చేశారన్నారు. అప్పటికే అక్కడ నాలుగైదువందల మంది నాకు సంఘీభావంగా ఉండటంతో భయపడి అక్కడి నుంచి వెళ్లిపోయారు. రుస్తుం మైన్‌లో అత్యంత ప్రమాదకరమైన పేలుడు పదార్థాలను గుర్తించాం..మీడియాకు కూడా చూపించామని తెలిపారు. ప్రధానమంత్రి, కేంద్రమంత్రులు, రాష్ట్రంలో సీఎస్, డీజీపీతో పాటు కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదులు పంపాం..ఒక్కరు కూడా స్పందించి చర్యలు తీసుకోలేదని వెల్లడించారు. ప్రమాదకర పేలుడు పదార్థాలపై చర్యలు తీసుకోవాలని విశాఖలోని మైన్ సేఫ్టీ అధికారి స్పందించి జిల్లా అధికారులకు సిఫార్సు చేసినా అప్పటి కలెక్టర్, ఎస్పీ పట్టించుకోలేదన్నారు. నన్ను అర్ధరాత్రి బలవంతంగా అక్కడి నుంచి లిఫ్ట్ చేశారు. ఆ తర్వాత కొద్ది గంటల్లోనే మైన్ లోని క్వార్ట్జ్ నిల్వలను తరలించేశారు. అక్రమ మైనింగ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తే తానేం చేయలేనని ఆయన చేతులెత్తేశారు. ఈ రోజు ఆ అధికారి స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజీగా ఉన్నారు. రుస్తుం మైన్‌లో అక్రమంగా వెలికితీసిన క్వార్ట్జ్‌ను టన్ను రూ.35 వేలకు అమ్ముకుని వందల కోట్లు దోచేశారన్నారు. సర్వేపల్లి నియోజకవర్గానికి ఆ రోజు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన వ్యక్తి మంత్రి కూడా..ఆయన సొంత మండలమే గాక సొంతూరుకు దగ్గరలోనే ఈ దందా జరిగిందన్నారు. సొంత చిన్నాయన్ని గొడ్డలితో నరికి చంపి గుండెపోటని చెప్పిన వ్యక్తి నారాసుర రక్తచరిత్ర అంటూ సొంత పత్రికలో వార్తలు రాసుకున్నారు..అప్పట్లో ప్రజలు వాటిని నమ్మి అధికారాన్ని ఇచ్చారు. తిరుమల వెంకటేశ్వర స్వామికి చెందిన పింక్ డైమండ్ నారా చంద్రబాబు నాయుడి దొడ్లో ఉందని మాట్లాడారు, మా నాయకుడు సాఫ్ట్ కాబట్టి సరిపోయింది. లేదంటే ఆ రోజే ఒక పోలీసు అధికారిని పంపించి ఆ డైమండ్ ఉందని చెప్పిన పెద్దమనిషిని కాలర్ పట్టుకుని తీసుకువచ్చి ఎక్కడ ఉందో చూపించమని చెప్పాల్సిందన్నారు. చివరకు శ్రీవారికి పింక్ డైమండ్ అనేదే లేదని , వారి ఇలాఖాలో పనిచేసిన ధర్మారెడ్డే చెప్పుకొచ్చారన్నారు. సొంత చిన్నాయన్ని చంపి ఆయన బిడ్డను సుప్రీం కోర్టు వరకు తిరిగే పరిస్థితి తెచ్చారన్నారు. ఇద్దరు చెల్లెల్లు ఉంటే..ఇద్దరూ తమకు న్యాయం చేయాలని, అన్న నుంచి రక్షణ కల్పించాలని పోరాడటం చూశాం. సొంత చెల్లెల్ల పరిస్థితే అలా ఉంటే ఆ ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలకు రక్షణ లభిస్తుందని ఎలా ఊహించగలమని తెలిపారు. మా నియోజకవర్గం సర్వేపల్లిలో ఒక ఎస్సై దళిత సోదరుడు ఉదయగిరి నారాయణను లాకప్ డెత్ చేశాడు. ఆ ఘటనపై జాతీయ స్థాయిలో పోరాడి ఎస్సీ కమిషన్ వచ్చేలా చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచాం..ఈ రోజు నారాయణ భార్య ప్రభుత్వ ఉద్యోగం చేస్తోందన్నారు. కావలిలో మరో దళిత సోదరుడు కరుణాకర్ వైసీపీ నేతల వేధింపులతో ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ ఘటనను కూడా ఎస్సీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చేశామన్నారు. కరుణాకర్ కుటుంబసభ్యులను పరామర్శించేందుకు మా యువ నాయకుడు నారా లోకేష్ బాబు వచ్చిన సమయంలో రోడ్డుపై నడిచామని, మా అందరిపై కేసులు బనాయించారు. అమరావతి రైతులు తిరుపతికి పాదయాత్రగా వెళ్లే సమయంలో పొదలకూరులో రోడ్డు పక్కన ఓ ఖాళీ స్థలంలో భోజనాలు ఏర్పాటు చేశామన్నారు. పోలీసులు వచ్చి అక్కడ వేసిన పందిర్లను తొలగిస్తే నడిరోడ్డుపై అక్కచెల్లెళ్లు భోజనం చేయాల్సి వచ్చిందన్నారు. ఇలాంటి దుర్మార్గాలెన్నో ఆ ఐదేళ్లు చూశామన్నారు. సర్వేపల్లి రిజర్వాయర్‌లో భారీ ఎత్తున గ్రావెల్‌ను అక్రమంగా కొల్లగొట్టారు. గ్రావెల్ గుంతలను కొలతలు వేసేందుకు వెళ్లిన మా వాళ్లపై దాడి చేయడంతో పాటు రౌడీషీట్లు ఓపెన్ చేయించారు. ఈ అక్రమ దందాకు సంబంధించి ఆర్టీఐ ద్వారా సమాచారం సేకరిస్తే ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పేరుతో ఫోర్జరీ సంతకాలు చేసి గ్రావెల్ తరలించినట్లు వెలుగులోకి వచ్చిందన్నారు. ఉదయగిరి నారాయణను హతమార్చిన ఎస్సై కరిముల్లా వెంకటాచలం మండలంలో ఇద్దరు అమాయకులను బలితీసుకున్నాడు. కోవిడ్ సమయంలో ఉస్మాన్(22) పొలంలో చెట్టు కింద స్నేహితులతో ఉండగా ఎస్సై కరిముల్లా వెళ్లి చావబాదాడు. ఆ దెబ్బలతో ఇంటికెళ్లి కుప్పకూలి శవమైపోయాడన్నారు. షాజహాన్ అనే కుర్రాడు కూడా కరిముల్లా చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. అదే కరిముల్లా ఇటీవల వెంకటాచలం స్టేషన్‌లో సీజ్ చేసిన బంగారు ఆభరణాలను మాయం చేసిన కేసులో సస్పెండ్ అయ్యాడు. ముగ్గురు ప్రాణాలను బలితీసుకోవడంతో పాటు మరో గిరిజన యువకుడు మతిస్థిమితం కోల్పోవడానికి కారణమైన ఎస్సైపై సీఐడీ విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అమాయకులైన గిరిజనుల భూములను ఫ్రీహోల్డ్ పేరుతో వైసీపీ పెద్దమనుషులు కాజేశారు. వాటిని అమ్మేసి సొమ్ము చేసుకున్నారు. మా నియోజకవర్గంలోని సర్వేపల్లి గ్రామంలో 6 ఎకరాలకు పైగా భూములను ఎకరా రూ.35 లక్షల చొప్పున అమ్మేసుకున్నారు. అత్యంత అమాయకులు, నిరక్షరాస్యులైన గిరిజనులకు న్యాయం చేయడంతో పాటు వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని ఎమ్మెల్యే సోమిరెడ్డి సూచించారు.

# ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య వివాహ వార్షికోత్సవం

### పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన టీడీపీ నాయకులు
### అన్నా క్యాంటీన్, స్వర్ణ స్వయంకృషి, మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కటింగ్, భోజనాలు
### సొంత నిధులతో భోజనాలు ఏర్పాటు చేసిన దామా మల్లేశ్వరరావు









(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మార్చి 11)

కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సౌజన్య దంపతులు పెళ్లిరోజు సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా పట్టణంలోని వెంకటనారాయణ బజార్‌లో దామా మల్లేశ్వరరావు సొంత నిధులతో అన్నా క్యాంటీన్ వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి మంగళవారం మూడు పూటలా ఉచితంగా భోజన ఏర్పాట్లు చేశారు. కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయంకృషి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేకు కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు సొంత నిధులతో విద్యార్థులకు భోజన సాదుపాయం ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమములో చిలకపాటి మధు బాబు, మచ్చు శ్రీనివాసరావు, షేక్ రఫీ, వడేళ్ల రవిచంద్ర, బెజవాడ ప్రసాద్, రావూరి రామా కోటయ్య, కొత్తూరి వెంకట సుధాకర్, సుదీర్, వేణు, శివ, మనోహర్, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## "యువత పోరు" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### పోస్టర్ ఆవిష్కరణ చేసిన మాజీ ఎమ్మెల్యే, కందుకూరు వైసీపీ ఇంచార్జి బుర్రా మధు సూదన్ యాదవ్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మార్చి 11)

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిపెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు పీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, నిరుద్యోగ యువతకు రూ.3,000 భృతి చెల్లించాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఉపసంహరించుకోవాలని నిరసన గళం తెలుపడానికి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ప్రభుత్వం సర్కార్ పై నిరసన గళం తెలుపడానికి ఈ నెల 12వ తేదీన తలపెట్టిన "యువత పోరు" అనే కార్యక్రమం కందుకూరు పార్టీ కార్యాలయంలో ఇంచార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ నాయకులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు. ఈ నెల 12 తేదీన నెల్లూరులో విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులతో కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కి వినతి పత్రం సమర్పించనున్నారు. అందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయుకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తి గృహ నిర్మాణాలకు అదనపు ఆర్థికసాయం

## ఎస్టీలకు రూ.75వేలు, ఎస్సీ, బీసీలకు రూ.50వేలు
## ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం
## జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు ప్రయోజనం
## జిల్లా కలెక్టర్ ఆనంద్



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 11)

2019-24 మధ్యకాలంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశలలో అసంపూర్తిగా నిర్మాణంలో వున్న ఇళ్లను పూర్తి చేయడానికి అదనంగా ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు జిల్లా ఆనంద్ తెలిపారు. ఈ మేరకు గృహనిర్మాణశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జారీ చేసిన జి.ఓ.ఆర్టీ నెం.9, తేది.10.03.2025 ఉత్తర్వులు అందినట్లు చెప్పారు. ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు , అత్యంత వెనుకబడిన గిరిజనులకు రూ. లక్ష అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ సాకారంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇల్లు' ఏర్పరచాలనే దృఢనిశ్చయంతో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాల పూర్తికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పిఎంఎవై 1.0లో ఇల్లు మంజూరై ఇంకనూ వివిధ దశలలో నిర్మాణంలో వున్న గృహాలకు అదనంగా ఆర్థికసాయం అందించి ఆ ఇళ్లను పూర్తి చేసేందుకు ప్రభుత్వం సంకల్పించినట్లు చెప్పారు. పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ-1.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) -1.0 మరియు పి.ఎం.జన్మన్ పథకాల క్రింద ఇప్పటికే గృహాలను మంజూరు చేసిన లబ్దిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. ప్రభుత్వం అందజేసే యూనిట్ కాస్టు రూ.1.80 లక్షలకు అదనంగా ఈ అదనపు ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు లబ్ధిదారులు ఇల్లు పూర్తి చేసుకోవడానికి తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, వార్డు అమెనిటీస్, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు ఈ విషయాన్ని విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకునేలా సమన్వయంతో కృషిచేయాలని సూచించారు.


**జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు రూ.1199.85 కోట్లు నిధులు మంజూరు : కలెక్టర్ ఆనంద్**

ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సాయం వలన జిల్లాలో 75344 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలోని ఆత్మకూరులో 8467, కందుకూరులో 6159, కావలిలో 10779, కోవూరులో 8696, నెల్లూరుసిటీలో 6690, నెల్లూరురూరల్ 8400, సర్వేపల్లి 19267, ఉదయగిరిలో 6886 ఇళ్లకు సంబంధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు రూ.1199.85 కోట్లు మంజూరైనట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. వివిధ దశల్లో ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయిన లబ్ధిదారులందరూ జూన్ నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకునేందుకు ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. లబ్ధిదారులందరూ కూడా ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు ఆర్థిక సహాయాన్ని వినియోగించుకుని సొంతింటికల సాకారం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అదే విధంగా నూతనంగా పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ-2.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) -2.0, పి.ఎం.జన్మన్ తదితర పథకాల క్రింద యూనిట్ కాస్టుగా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# దుష్ప్రచారాల్లో జగన్, వైకాపాకు ఆస్కార్ అవార్డులు ఇవ్వాలి

## విద్యా ప్రమాణాలు నాశనం చేసి, ఫీజులు ఎగ్గొట్టి దొంగ ధర్నాలా
## విద్యా వ్యవస్థపై చర్చలో అసెంబ్లీ వేదికగా జగన్ పై ధ్వజమెత్తిన
## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 11)



రాష్ట్రంలో తప్పుడు, దుష్ప్రచారాల్లో జగన్, వైకాపాకు ఆస్కార్ అవార్డులు ఇవ్వాలంటూ ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నాడు బాబాయిని హత్య చేసి పక్కవాళ్ల పైకి తోసేసే ప్రయత్నం చేశారని, అదే రీతిలో 5ఏళ్లూ విద్యా ప్రమాణాలు నాశనం చేసి. ఫీజులు ఎగ్గొట్టి, ఇప్పుడు ధర్నాలు చేస్తామంటున్నారని వైకాపా, జగన్ తీరుని తూర్పారా బట్టారు. గురువును దైవంగా భావించే సమాజంలో టీచర్లను మద్యం షాపులు, మరుగుదొడ్ల వద్ద కాపలా పెట్టి మళ్లీ ఏం మొహం పెట్టుకుని మాట్లాతున్నారో అర్థం కావడం లేద ని ఎద్దేవా చేశారు. మంగళవారం అసెంబ్లీలో విద్యావ్యవస్థపై చర్చ సందర్భంగా వైకాపా, జగన్ తీరుపై విరుచుకు పడ్డారు చీఫ్‌విప్ జీవీ. నాడు-నేడు పేరు చెప్పిన రంగులు వేసుకోవడం తప్ప జగన్ చేసిందేమీ లేదన్నారు. 2018 వరకు దేశంలోనే 3వ స్థానంలో ఉన్న విద్యా ప్రమాణాలు 2024నాటికి పాతాళానికి పడిపోవడం, అసర్ నివేదికలే సాక్ష్యమన్నారు. జగన్ విధానాల దెబ్బకి 2.43లక్షల మంది డ్రాపౌట్ అయ్యారని, 12లక్షలమంది ప్రభుత్వబడులు వదిలేసి ప్రైవేటులో చేరారని ఆవేదన వ్యక్తం చేశారు. 8వ తరగతి విద్యార్థి కనీసం 2వ తరగతి పాఠాలు చదవలేని దుస్థితి తెచ్చిన వారికి చదువు విలువ తెలుసా అని ప్రశ్నించారు. 117జీవోతో వేలాదిబడులు మూసేయించారని, ఎయిడెడ్ పాఠశాలలకు ఉరి బిగించారని వాపోయారు. 40లక్షల మంది అమ్మఒడి ఎగ్గొట్టారని, కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం పథకం కోసం 9వేల 407 కోట్లు ఇచ్చామన్నారు. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ, జీవో 117 రద్దు చేసినందుకు టీచర్లు ధన్యవాదాలు తెలుపుతున్నారన్నారు. జగన్ మధ్యాహ్న భోజన పథకం బిల్లులు కూడా ఇవ్వకుండా ఏడిపించారని, జూనియర్ కాలే జీల్లో మొత్తానికి ఆ పథకమే మూసివేశారన్నారు. పుస్తకాలు ఇవ్వడం ఆపేశారని గుర్తు చేశారు. ఆ బకాయిలు కూటమిప్రభుత్వం కడుతోందన్నా రు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, విద్యార్థు లకు కాస్మోటిక్స్ ఛార్జీలు జగన్ ప్రభుత్వం బకాయిలు పెడితే ఆ రూ. 22 కోట్ల 52 లక్షలు కూట మి వచ్చాకే కట్టామన్నారు. మధ్యాహ్న భోజనానికి రూ. 110 కోట్లు బకాయిలు చెల్లించామని తె లిపారు. ఇంత జరిగాక కూడా జగన్ ఫీజుల పేరిట ధర్నాలు అంటుంటే మొగుడుని కొట్టి మొగశాలకు ఎక్కినట్లు ఉందని ఎద్దేవా చేశారు. ఇదే కొనసాగితే జగన్‌కు ప్రజలు మళ్లీ బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కూటమి ప్రభుత్వం, లోకేష్ విద్యాశాఖ మంత్రిగా వచ్చాక మళ్లీ విద్యావ్యవస్థను పట్టాలెక్కించే ప్రయత్నం చేస్తున్నారని దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందనే విషయం గుర్తెరిగి చర్యలు తీసుకుంటారని తెలిపారు. విద్యార్థుల్లో విలువలు, బాధ్యత, దేశభక్తి పెంచేలా చర్యలు తీసుకోవాలని, నైతిక విలువలను కూడా ఒక సబ్జెక్టుగా పెట్టి మార్కులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మహిళలను దగా చేసిన జగన్‌రెడ్డి

## మహిళా సాధికారతకు పెద్ద పీట వేసిన టిడిపి
## తల్లి చెల్లిని గెంటేసిన వ్యక్తికి అక్క చెల్లి అనే అర్హత లేదు
## ప్రభుత్వ చీఫ్ విప్ జివి ఆంజనేయులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మార్చి 11)



మహిళలకు అనేక సంక్షేమ పథకాలు ఇస్తామని నమ్మించి జగన్ రెడ్డి మాట తప్పి గత ఐదేళ్ళ వైసిపి పాలనలో మహిళలను దగా చేసాడని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసన సభ్యుడు జివి ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నాడు ఉచితంగా ఇల్లు ఇస్తామని ఓటియస్ పేరుతో ఒక్కో మహిళనుండి 10వేల నుండి 30వేలు వసూలు చేయడం, టిడ్కో ఇల్లు ఇవ్వకపోవడం, సెంటు పట్టా పేరుతో మహిళలను అప్పులపాలు చేసారని ఆయన ఎద్దేవ చేసారు. నాడు చంద్రబాబు పాలనలో అంగన్ వాడీలకు జీతాలు 6300కు పెంచారని, జగన్ పాలనలో జీతాలు పెంచాలని ప్రశ్నించిన అంగన్‌వాడీలపై దాడులు చేయించి అరాచాకానికి పాల్పడ్డారన్నారు. చంద్రన్నపాలనలో 0వడ్డీని 5లక్షల వరకు అమలు చేస్తే, 10లక్షలకు పెంచుతామని హామీ ఇచ్చిన జగన్ రెడ్డి 3లక్షలకు కుదించి మహిళలకు అన్యాయం చేసారన్నారు. 10వేల కోట్లు పొదుపు సొమ్ము, 2100కోట్లు అభయ హస్తం నిధులు దోచేసిన జగన్ రెడ్డి డ్వాక్రా వ్యవస్థ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. పెళ్ళి కానుక, బడికొస్తా సైకిళ్ళపంపిణి రద్దు చేయడం, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్, ఫ్రీడర్ అంబులెన్స్‌లు దూరం చేయడం, గిరిజన గర్భినీల వసతి గృహాలను నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. దిశ పేరుతో డ్రామా తప్ప ఆడబిడ్డలకు జగన్ పాలనలో రక్షణ లేదని, వైసిపి పాలనలో 30,196మంది మహిళలు, చిన్నారులు మిస్ అవ్వడం దుర్మార్గాం అన్నారు. తల్లికి చెల్లికి న్యాయం చేయలేని జగన్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలని అక్క చెల్లి అనే అర్హత ఎక్కడదని ప్రశ్నించారు. టిడిపి ఆవిర్భావం నుండి రాష్ట్రంలో మహిళ సాదికారతకు పెద్దపీట వేస్తూ వచ్చిందని, ఆస్తిలో సమానా హక్కు, డ్వాక్రా సంఘాల ఏర్పాటు, మహిళల పేరుపై ఇళ్ళపట్టాలు, ఇంటినిర్మాణం వంటి ఎన్నో పథకాలు టిడిపి తీసుకొచ్చిందన్నారు. మహిళా సంక్షేమానికి 2025%-%26బడ్జెట్‌లో మహిళా శిశు సంక్షేమానకి 4332కోట్లు కేటాయించి ఆదుకుందన్నారు. వైసిపి ప్రభుత్వంలో నిర్వీర్యం చేసిన డ్వాక్రా సంఘాలకు కూటమి ప్రభుత్వం పూర్వ వైభవం తెచ్చేందుకు కృషి చేస్తుందని, 0వడ్డీ రుణాల పరిమితిని 5లక్షలకు పెంచిదన్నారు. యస్.సి, యస్.టి మహిళల జీవనోపాది మెరుగుకు 50వేల నుండి 5లక్షల వరకు వడ్డీలేని రుణాలు ఇవ్వనుందని, వడ్డీరాయితీ రుణాలను త్వరలో 10లక్షలకు పెంచనుందని, అంగన్‌వాడీలు, ఆషావర్కర్లు ఎన్నాళ్లకుగానో ఎదురు చూస్తున్న గ్రాడ్యూటి చెల్లింపుకు శ్రీకారం చుట్టి మహిళలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసి ఆదుకుంటుందని ఆయన స్పష్టం చేసారు.

# ప్రభుత్వం పై విమర్శలు చేయించడం దుర్మార్గం

## - తెలుగు నాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ - రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డం ఆదిలక్ష్మి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలల లోపే కొంతమంది స్వార్థపూరితంగా అంగన్‌వాడీలను రెచ్చగొట్టి ప్రభుత్వం మీద విమర్శలు చేయించడం దుర్మార్గమని తెలుగు నాడు అంగన్‌వాడీ టేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గడ్డం ఆదిలక్ష్మి విమర్శించారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తొమ్మిది నెలల్లోనే అంగన్వాడీలకు గ్రాట్యుటీ, 60నుండి 62 సంవత్సరాలకు పెంచుతూ మట్టి ఖర్చులకు 15000 రూపాయలు 1 జీవో చేయడమే కాకుండా,రిటైర్ అయిన తర్వాత లక్ష రూపాయలు ఆయాలకు 50 వేలు భృతి ప్రకటించారని, ఇవేమీ చూడకుండా కూటమి ప్రభుత్వంపై కొంతమంది అంగన్వాడీలకు రెచ్చగొట్టి విజయవాడలో ధర్నాలు చేయటం సమంజసం కాదన్నారు. అంగన్వాడీ డ్వాక్రా ఒంగోలు పార్లమెంటు అధ్యక్షురాలు ఉప్పలపాటి నాగేంద్రమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలపై కరకుశత్వం చూపిన జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి అంగన్వాడీలను ఇబ్బంది పెట్టిన జగన్ రెడ్డి వారికి జీతాలు పెంచకుండా నెలవారి జీతాలు సకాలంలో ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించి నిజమైన పెత్తందారుల ప్రవర్తించాడు. తెలంగాణ కంటే వెయ్యి రూపాయలు ఎక్కువ జీతం ఇస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి తీరా అధికారం రాగానే నమ్మించి నట్టేట ముంచాడు జగన్ రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీని అమలు చేయమని ప్రజాస్వామ్యబద్ధంగా అంగన్వాడీలు సమ్మె చేస్తే వారిపై ఉక్కు పాదం మోపాడన్నారు. ప్రకాశం జిల్లాలో టంగుటూరు మండలం రావివారిపాలెంలో రాజకీయ కక్షతో అంగన్వాడీ కార్యకర్తను పట్టపగలు వైసిపి నేత





ట్రాక్టర్‌తో తొక్కించి చంపడం జరిగిందన్నారు. జగన్ ప్రభుత్వం అంగన్వాడీ కార్యకర్త హనుమాయమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయలేదు పిల్లలకు ఉద్యోగాలు కల్పించలేదు . ఆరోజు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి చంద్రబాబు నాయుడు ఐదు లక్షల రూపాయలు హనుమాయమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. మీరు అంగన్వాడీలకు ఏం చేశారు . మీరా కూటమి ప్రభుత్వాన్ని విమర్శించేది. గత ఐదేళ్లు ఏం చేస్తున్నారు? ఇప్పుడు కూటమి ప్రభుత్వం వచ్చి 9 నెలలు, ఇంతలోనే ఏం తొందర అయిందని త్వరలోనే నారా చంద్రబాబు నాయుడు అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలుగు నాడు రాష్ట్ర అంగన్‌వాడీ డ్వాక్రా కార్యనిర్వహణ కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి, ప్రధాన కార్యదర్శి షేక్ మెహిరున్నిసా బేగం పాల్గొన్నారు.

# తల్లి, బిడ్డల ఆరోగ్యం విషయంలో కంగారు మదర్ కేర్ సెంటర్‌లు కీలక పాత్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మార్చి 11)

కంగారు మదర్ కేర్ సెంటర్‌లు తల్లి, బిడ్డల ఆరోగ్యం విషయంలో కీలక పాత్ర వహిస్తాయని, ఈ మేరకు జిల్లా యంత్రాంగం చేస్తున్న ప్రయత్నాలు అభినందనీయం అని కమ్యూనిటీ ఎంపవర్‌మెంట్ ల్యాబ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ట్రాయ్ చున్నిగం అన్నారు. జి జి హెచ్ లో కంగారు మదర్ కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తున్న నేపథ్యంలో జి జి హెచ్ లో ఉన్న సౌకర్యాలను పరిశీలించేందుకు సీఈబీ టీం జిజిహెచ్‌లో గైనిక్, పెడియాట్రిక్స్, ప్రతిపాదిత కంగారు మదర్ కేర్ ప్రదేశాన్ని సూపరింటిండెంట్ డాక్టర్ టి.జమునతో కలిసి పరిశీలించారు. సీఈబీ టీం సభ్యులు వివేక్ సింగ్ రీసెర్చ్ డైరెక్టర్, శ్రావ్య ప్రోగ్రామ్ ఆఫీసర్‌లు తొలుత సూపరింటిండెంట్‌తో పాటు వైద్యులను కలిసి పలు అంశాలను చర్చించారు. అనంతరం ఎస్ఎన్‌సీయు విభాగాలను, గైనిక్ వార్డ్‌లను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో కంగారు మదర్ కేర్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తున్నారని ఇందులో భాగంగా సీఈబీ పూర్తి స్థాయిలో సాంకేతిక, పలు అంశాలలో పని చేస్తుంది అని వీరు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని జిజిహెచ్ సూపరింటిండెంట్ జమున బృందానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ కిరణ్, డిసిహెచ్ డా సూరిబాబు, కంగారు మదర్ కేర్ నోడల్ అధికారి డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, హెచ్‌వోడీలు డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ శివ రామ కృష్ణ, డాక్టర్ తిరుమల రావు, నర్సింగ్ సూపరింటిండెంట్ ధన లక్ష్మి తదితరులు వున్నారు.

# యువత పోరును జయప్రదం చేయండి

## మాజీ పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 11)



మార్చి 12న వైసీపీ ఆధ్వర్యంలో యువత పోరును విజయవంతం చేయాలని నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జ్, మాజీ పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటంలో మంగళవారం విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేస్తూ నిరుద్యోగ సమస్యపై జిల్లా కలెక్టర్కు మెమొండ్రం ఇచ్చే కార్యక్రమంలో ప్రతి ఒక్కరు వైసీపీ కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమంను గాలికి వదిలేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా విద్యార్థులు ఆవేదనను చూచి పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను కట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈనెల 12వ తారీకున యువత పోరుబాట కార్యక్రమంలో అన్ని వర్గాల వారు పాల్గొని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని ఆయన ప్రకటనలు వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, నాయకులకు విజ్ఞప్తి చేశారు.

# దేశంలో మోడీ పాలన విఫలం

## కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ ఆరోపణ



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మార్చి 11)

భారతదేశంలో బిజెపి ప్రభుత్వం అభివృద్ధి పథంలో పూర్తిగా విఫలమైందని కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ ఆరోపించారు. మంగళవారం నెల్లూరు ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రధాని 11 సంవత్సరాలు కావస్తున్నా కేవలం విదేశీ పర్యటనలే తప్ప భారత దేశంలో అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. నరేంద్ర మోడీ ఎన్నికల సమయంలో ఎన్నో హామీలు ఇచ్చారని హామీలు నెరవేర్చిన దాఖలాలు లేవని ఆయన అన్నారు. కేవలం విదేశీ పర్యటనలతో కాలయాపన చేయడం తప్ప దేశంలో అభివృద్ధి ఎక్కడ చూపారు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశంలో ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిచిందంటే కేవలం ఇవేం ట్రంప్ లు తప్ప మరి ఏమీ లేదన్నారు. దానిపై పూర్తిస్థాయిలో ఎలక్షన్ కమిటీ విచారణ జరిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన డిమాండ్ చేశారు. నరేంద్ర మోడీ ఎన్నికల దృష్టిలో చెప్పిన ఏ ఒక్కటి నెరవేర్చలేదని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమాన్ని దృష్టి మర్చిపోయి అతను వేసుకునే దుస్తులు కొన్ని వేల కోట్ల రూపాయలు ఉంటాయని ఆయన ఆరోపించారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వంలో కూడా ఎన్డీఏ కోటమి తర్వాత అభివృద్ధి శూన్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ప్రజలకి ఇచ్చిన ఏ హామీలను సక్రంగా నిర్వహించలేదని ఆయన తెలిపారు. త్వరలో జమిలి ఎన్నికల రానున్నాయని తెలంగాణలో మాదిరిగా రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానున్నదని ఆయన జోష్యం చెప్పారు. పత్రికా విలేకరుల సమావేశంలో జిల్లా నాయకులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com